

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 18-09-2025 | సంపుటి - 27 | సంచిక - 127 | రూ : 4 | పేజీలు: 8




ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి

## నోటిఫికేషన్

2లో

### నిజాం పాలనలో

## అనేక దారుణాలు జరిగాయి

హైదరాబాద్ విమోచనంపై నరేంద్ర మోదీ వ్యాఖ్యలు

- సర్దార్ పటేల్ ఉక్కు సంకల్పం వల్లే హైదరాబాద్ విలీనం సాధ్యమైందని వెల్లడి
- గత ప్రభుత్వాలు ఈ చారిత్రక దినాన్ని దశాబ్దాలుగా విస్మరించాయని విమర్శ
- తమ ప్రభుత్వం వచ్చాకే ఈ వేడుకను చిరస్మరణీయం చేసిందని వ్యాఖ్య

2లో





2లో

### పేద ప్రజలకు అండగా

## ప్రభుత్వ పాలన...

- పేద ప్రజలకు అండగా ప్రభుత్వ పాలన..
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



2లో

## ఇది పొంతన లేని తీర్పు

- పిటిషనర్ల సందేహాలన్నీ నివృత్తి చేశాం
- రీవాల్యుయేషన్‌కు నిబంధనలు అనుమతించవు
- సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేయండి
- హైకోర్టు డివిజన్ బెంచ్‌లో టీజీపీఎస్సీ అప్పీలు

### మా పాలనలో

# బంధు ప్రీతికి తావులేదు



- కొందరు అభివృద్ధి నిరోధకులుగా మారారు
- స్వార్థ రాజకీయాల కోసం ప్రగతిని అడ్డుకుంటున్నారు
- తెలంగాణ సమాజం వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి
- అభివృద్ధి.. సంక్షేమం.. మాకు రెండు కళ్లు
- ప్రజా పాలన దినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: సాయుధ పోరాట స్ఫూర్తితో మొదలైన మన ప్రయాణం... ప్రపంచ వేదికపై తెలంగాణ జెండా ఎగిరే స్థాయికి చేరాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. "1948, సెప్టెంబరు 17... ఈ గడ్డపై రాచరికానికి ఘోరీ కట్టి.. ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం. అదే విధంగా డిసెంబరు 7, 2023.. స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరో మైలురాయి. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో.. మునుపటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచనలే ప్రామాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. తప్పులుంటే దిద్దుకుంటున్నాం." అని సీఎం పేర్కొన్నారు. 'ప్రజా పాలన దినోత్సవం' సందర్భంగా

తరువాయి 2లో

## చక్కెర, ఉప్పు, నూనె వాడకం తగ్గించాలని కోరుతున్నా

- విశాఖలో 'స్వస్థ్ నారీ' కార్యక్రమం... హాజరైన నిర్మలా సీతారామన్, చంద్రబాబు
- హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశే మా నినాదం అన్న చంద్రబాబు
- మహిళా ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది అని ఉద్ఘాటన
- ప్రతీ కుటుంబానికీ రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా అని ప్రకటన



**అమరావతి, సెప్టెంబర్ 17 :** ఆరోగ్యవంతమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమే తమ ప్రభుత్వ ధ్యేయం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ప్రజల ఆరోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం విశాఖపట్నంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'స్వస్త్ నారీసశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

తరువాయి 2లో




2లో

### ప్రధాని మోదీ

## బర్త్‌డే స్పెషల్..

ప్రపంచ రికార్డు దిశగా భారీ రక్తదాన శిబిరండండి

- అహ్మదాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద రక్తదాన శిబిరం
- ప్రారంభించిన గుజరాత్ హోంమంత్రి హర్ష్ సంఘ్వీ
- రక్తదాన అమృత్ మహోత్సవ్ 2.0 పేరిట భారీ ఈవెంట్
- 75 దేశాల్లో 3 లక్షల యూనిట్ల రక్తం సేకరణే లక్ష్యం
- సేవే పరమావధి అనే మోదీ స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం

### తెలంగాణ చరిత్రలో

## ఈరోజు మైలురాయి

- తెలంగాణ చరిత్రలో ఈరోజు మైలురాయి : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- నల్లగొండ జిల్లా పోరాటాలకు నిలువెత్తు సాక్ష్యం
- ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



2లో

# చక్కెర, ఉప్పు, నూనె వాడకం తగ్గించాలని కోరుతున్నా: సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు.

**మహిళల ఆరోగ్యానికే పెద్దపీట**

మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, తద్వారా రాష్ట్రం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. "మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించుకోవాలి" అని ఆయన ప్రజలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'స్వస్త్ నారీసశక్త్ పరివార్' కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 13,944 హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "ఈ రోజు నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల పాటు ఈ వైద్య శిబిరాలు కొనసాగుతాయి. హైబీపీ, షుగర్, ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్లతో పాటు టీబీ వంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారు" అని ఆయన వివరించారు. గైనకాలజీ, ఈఎన్‌టీ, కళ్లు, డెర్మటాలజీ, సైకియాట్రీ వంటి స్పెషలిస్ట్ వైద్యుల సేవలు ఈ క్యాంపుల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

**ప్రజారోగ్యానికి భరోసా**

ప్రజారోగ్య పరిరక్షణ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఈ ఏడాది ఆరోగ్య రంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్లు ఖర్చు చేస్తోంది. వైద్య ఖర్చులు పెరిగిపోయిన ఈ రోజుల్లో, పేదలకు అండగా నిలిచేందుకు యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను తీసుకొచ్చాం" అని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.2.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తున్నట్లు ప్రకటించారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడే పేదల కోసం ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు అయ్యే చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 'ప్రాజెక్ట్ సంజీవని' ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

**మహిళాభ్యున్నతే లక్ష్యం**

మహిళల సంక్షేమానికి, ఆర్థిక సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకాలను అమలు చేస్తున్నాం. డ్వాక్రా, మెప్మా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చాం" అని ఆయన పేర్కొన్నారు. డ్వాక్రా మహిళల పొదుపు రూ.20 వేల కోట్లు దాటిందని, వారి రుణాల చెల్లింపులో క్రమశిక్షణ అద్భుతమని ప్రశంసించారు. లక్ష మంది మహిళలను లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పిస్తే, ప్రధాని మోదీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తుచేశారు.

**ప్రధాని మోదీ పాలనపై ప్రశంసలు**

ఈ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజున జరగడం సంతోషంగా ఉందని చంద్రబాబు అన్నారు. "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యంపై ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా దేశానికి సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు. మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలోనే భారత్ ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, 2047 నాటికి నంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ దేశానికి సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు.

**విశాఖపై వరాల జల్లు**

విశాఖ నగర ప్రజల స్ఫూర్తిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. "హుద్‌హుద్ తుఫాను సమయంలో విశాఖ వాసులు చూపిన చొరవ, సేవాభావాన్ని ఎప్పటికీ మరువలేను. విశాఖ దేశంలోనే అత్యుత్తమ నగరం, మహిళలకు అత్యంత సురక్షితమైన ప్రాంతం" అని ఆయన అన్నారు. త్వరలోనే నగరానికి గూగుల్ సంస్థ రాబోతోందని, భవిష్యత్తులో విశాఖను దేశంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్, సెప్టెంబర్ 17 : ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్టీసీలో 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు భర్తీ చేయనున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అక్టోబరు 8 నుంచి 28 వరకు దరఖాస్తు గడువు తేదీగా నిర్ణయించారు. డ్రైవర్ పోస్టులకు 22 నుంచి 35ఏళ్లు, శ్రామిక్ పోస్టులకు 18నుంచి 30ఏళ్ల వయసు వారు అర్హులని తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 5 ఏళ్లు, ఎక్స్ సర్వీస్ మెన్ అయితే 3ఏళ్లు వయో పరిమితి సడలింపు ఉంటుందని బోర్డు తెలిపింది. స్కిల్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు పేర్కొంది. పూర్తి వివరాల కోసం www.tgprb.inలో చూడాలని పోలీసు నియామక మండలి తెలిపింది.

## ఇది పొంతన లేని తీర్పు

హైదరాబాద్: గ్రూప్ 1 పరీక్ష నిర్వహణ, ఫలితాలకు సంబంధించి సింగిల్ జడ్జి పొంతన లేని తీర్పు వెలువరించారని హైకోర్టుకు టీజీపీఎస్సీ నివేదించింది. ఒకవైపు పునర్‌మూల్యాంకనం చేయాలని లేదా 8 నెలల్లో మళ్లీ పరీక్ష నిర్వహించాలని ఆదేశిస్తూ... లేకపోతే పరీక్షను రద్దు చేస్తామంటూ పరస్పర విరుద్ధంగా తీర్పు ఇచ్చారని పేర్కొంది. అభ్యర్థుల సంఖ్య, మూల్యాంకనం, వేర్వేరు హాల్‌టికెట్లు, పరీక్ష కేంద్రాల కేటాయింపు సహా పిటిషనర్లు లేవనెత్తిన అన్ని సందేహాలను నివృత్తి చేశామంది. తమ వాదనలను, సమర్పించిన ఆధారాలను సింగిల్ జడ్జి పరిగణనలోకి తీసుకోకుండా సుప్రీంకోర్టు తీర్పులకు భిన్నంగా చట్టవిరుద్ధమైన తీర్పు వెలువరించారని తెలిపింది. సుప్రీంకోర్టు వెలువరించిన పలు తీర్పుల్లో పేర్కొన్న 'వక్రమైన తీర్పుల' పరిధిలోకి ఇది వస్తుందని పేర్కొంది. రీవాల్యుయేషన్ నిర్వహించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఆదేశం... టీజీపీఎస్సీ నిబంధన 3(9)(డి) కి విరుద్ధమంది. ఆధారాల్లేని ఆరోపణల నేపథ్యంలో పరీక్షను తిరిగి నిర్వహించడం చెల్లదని, పిటిషన్‌ను కొట్టివేయాలని కోరింది. గ్రూప్ 1 మెయిన్స్ జవాబు పత్రాలను పునర్‌మూల్యాంకనం చేయాలని లేదా 8 నెలల్లో మళ్లీ పరీక్ష నిర్వహించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో బుధవారం అప్పీలు దాఖలు చేసింది. బాధితులను (ఎంపికైనవారిని) ప్రతివాదులుగా చేర్చకుండా దాఖలు చేసిన పిటిషన్లు విచారణార్హం కాదని గుర్తించడంలో సింగిల్ జడ్జి విఫలమయ్యారంది. ఈ తీర్పును రద్దు చేయాలని కోరింది. అప్పీలులో 222 మందిని ప్రతివాదులుగా పేర్కొంది.

## పేద ప్రజలకు అండగా ప్రభుత్వ పాలన

పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, నేలకొండపల్లి మండల కేంద్రం ప్రధాన రహదారి సెంట్రల్ లైటింగ్ ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. నేలకొండపల్లి మండలం నందిగామ బ్రాంచ్ కెనాల్ 16 నుంచి అజయ్ తండా వరకు 4 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణం, రాజేశ్వరపురం గ్రామంలో 20 లక్షలతో, మోటాపురం గ్రామంలో 15 లక్షలతో, కొత్త కొత్తూరు గ్రామంలో 15 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల కుప్పగా తయారు చేశారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహాయం 12 వేలకు పెంపు, సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. 25 లక్షల రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో రైతు భరోసా క్రింద జమ చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. కొత్తకొత్తూరు గ్రామంలో నేలకొండపల్లి మండలానికి సంబంధించి కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు మంత్రి చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజాం పాలనలో అనేక దారుణాలు జరిగాయి

మధ్యప్రదేశ్, సెప్టెంబర్ 17 : హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అందించిన సేవలను స్మరించుకున్నారు. నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో జరిగిన దారుణాలను ఆయన గుర్తుచేశారు. దశాబ్దాల పాటు గత ప్రభుత్వాలు ఈ చారిత్రక దినాన్ని విస్మరించాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఈ విజయాన్ని చిరస్మరణీయం చేసిందని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో బుధవారం జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. "ఈ రోజు, సెప్టెంబర్ 17, ఒక చారిత్రకమైన రోజు. సరిగ్గా ఇదే రోజున దేశం సర్దార్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని చూసింది. భారత సైన్యం హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కల్పించి, భారతదేశ గౌరవాన్ని పునఃస్థాపించింది" అని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ విమోచన దినం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. "భారతమాత గౌరవం, ప్రతిష్ఠల కంటే ఏదీ గొప్పది కాదు" అని మోదీ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వాల తీరును పరోక్షంగా విమర్శిస్తూ, "దశాబ్దాలు గడిచిపోయినా ఈ చారిత్రక విజయాన్ని ఎవరూ పెద్దగా జరుపుకోలేదు. కానీ మా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చిరస్మరణీయం చేసింది. మేము ఈ రోజును 'హైదరాబాద్ విమోచన దినం'గా జరపడం ప్రారంభించాం. ఈ రోజు హైదరాబాద్‌లో ఈ వేడుకను ఎంతో గర్వంగా జరుపుకుంటున్నారు" అని తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న నాటి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలలో జాతీయ జెండాను ఎగురవేస్తారు.

## ప్రధాని మోదీ బర్త్‌డే స్పెషల్.. ప్రపంచ రికార్డు దిశగా భారీ రక్తదాన శిబిరం

గుజరాత్, సెప్టెంబర్ 17 : ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నగరంలోని నరేంద్ర మోదీ స్టేడియంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని గుజరాత్ హోంమంత్రి హర్ష్ సంఘ్వీ లాంఛనంగా ప్రారంభించారు. అఖిల భారతీయ తేరాపంత్ యువక్ పరిషత్ (ఏబీటీవైపీ) తమ 61వ వ్యవస్థాపక దినోత్సవం కూడా ఇదే రోజు కావడంతో 'రక్తదాన అమృత్ మహోత్సవ్ 2.0' పేరుతో ఈ భారీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా హర్ష్ సంఘ్వీ మాట్లాడుతూ.. 'సేవే పరమావధి' అనే ప్రధాని మోదీ ఆశయం స్ఫూర్తితో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం కేవలం ప్రాణాలను కాపాడటమే కాకుండా, సమాజంలో ఐక్యతను పెంపొందించి ఆరోగ్యకరమైన దేశ నిర్మాణానికి దోహదపడుతుందని ఆయన అన్నారు. సాధారణంగా నాయకుల పుట్టినరోజులను వేడుకలతో జరుపుకుంటారని, కానీ మోదీ పాలనలో ఆ రోజును లక్షలాది మంది ముఖాల్లో చిరునవ్వులు పూయించే సేవా దినంగా మార్చారని సంఘ్వీ ప్రశంసించారు. ఇంత భారీ స్థాయిలో శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను, రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వేలాది మంది దాతలను ఆయన అభినందించారు. ఈ రక్తదాన కార్యక్రమం కేవలం అహ్మదాబాద్‌కే పరిమితం కాలేదని, ప్రపంచవ్యాప్తంగా 75 దేశాల్లో 7,500కు పైగా శిబిరాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రపంచ స్థాయి ఉద్యమం ద్వారా మొత్తం 3 లక్షల యూనిట్ల రక్తాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్యక్రమం అనంతరం మంత్రి హర్ష్ సంఘ్వీ స్టేడియంలోని శిబిరాన్ని సందర్శించి, రక్తదాతలతో, నిర్వాహకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏబీటీవైపీకి చెందిన సీనియర్ ప్రతినిధులు, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మా పాలనలో బంధు ప్రీతికి తావులేదు

హైదరాబాద్: సాయుధ పోరాట స్ఫూర్తితో మొదలైన మన ప్రయాణం... ప్రపంచ వేదికపై తెలంగాణ జెండా ఎగిరే స్థాయికి చేరాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. "1948, సెప్టెంబరు 17... ఈ గడ్డపై రాచరికానికి ఘోరీ కట్టి.. ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం. అదే విధంగా డిసెంబరు 7, 2023.. స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరో మైలురాయి. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో.. మునుపటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచనలే ప్రామాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. తప్పులుంటే దిద్దుకుంటున్నాం." అని సీఎం పేర్కొన్నారు. 'ప్రజా పాలన దినోత్సవం' సందర్భంగా బుధవారం అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్యమంత్రికి సీఎస్ కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సీఎం.. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రసంగించారు. కొందరు రాష్ట్ర అభివృద్ధి నిరోధకులుగా మారి.. వారి రాజకీయ స్వార్థం కోసం పనిచేస్తున్నారని, వారి పట్ల తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమకు అభివృద్ధి.. సంక్షేమం రెండు కళ్లు అని, ఆ సంకల్పానికి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశీస్సులు కావాలని సీఎం కోరారు.

**విద్యపై వ్యయం.. పెట్టుబడి**

"గత పాలకుల మాదిరి కేజీ టు పీజీ లాంటి ఆకర్షణీయ నినాదాలతో సరిపెట్టడం కాకుండా.. ఆచరణీయ కార్యాచరణతో విద్యా వ్యవస్థను విశ్వ స్థాయి ప్రమాణాలతో పునర్నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నాం. గొప్ప విజన్‌తో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల' ఆలోచన చేశాం. అవి అవసరమా అని కొందరు సంకుచిత మనస్తత్వంతో ప్రశ్నించవచ్చు. ధనవంతుల పిల్లలు ఇంటర్నేషనల్ స్కూళ్లలో, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అభ్యసిస్తున్నప్పుడు.. పేద బిడ్డలు మాత్రం గాలి ఆడని బడుల్లో మగ్గిపోవాలా? వారి కలలకు రెక్కలు తొడగాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? అందుకే విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడి.

**త్వరలో రాష్ట్ర విద్యా పాలసీని తెస్తాం**

ప్రఖ్యాతిగాంచిన ఉస్మానియా, కాకతీయ లాంటి యూనివర్సిటీలు గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమై.. నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనాలుగా మిగిలాయి. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత.. మన యూనివర్సిటీలు కేంబ్రిడ్జ్, హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్ వంటి వర్సిటీలతో పోటీపడాలనే ఆశయంతో ఆలోచన చేస్తున్నాం. వర్సిటీలకు వీసీలను నియమించాం. ఉస్మానియా వర్సిటీకి రూ.542 కోట్ల బ్లాక్ గ్రాంట్‌తో పాటు.. మౌలికవసతుల కల్పనకు రూ.100 కోట్లు అదనంగా కేటాయించాం. మహిళా వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకుని, అంతర్జాతీయ స్థాయిలో వసతుల కల్పనకు రూ.500 కోట్లు కేటాయించాం. త్వరలో రాష్ట్ర విద్యా పాలసీని తీసుకురాబోతున్నాం.

## విచిత్రం...ఆ చిలిపి చిత్రం..?

ఆహా ! ఏమా వెలుగుల హరివిల్లు...
ఓహో ! ఏమా మోహాల మణిహారం...
మెరుపులా మిలమిల మెరుస్తుంది...
మత్తు మయూఖాల ఒంపుసొంపులతో...
చలికాలపు జలధారల్లో తడిసిన
జాజిపూల సువాసనలా గుప్పుమంటోంది

ఆ నడుము...
నాగుబాములా
నాట్యమాడుతుంది
నాజూకుగా ఊగిపోతోంది
ఆహ్వానం పలికే ఆ అరనవ్వు...
పసిడిగాలివోలె పరవశింపజేస్తుంది...

కైపెక్కించే మత్తెక్కించే...
హంసనడకల ఆ మయూరిని...
తనువును తపన పెట్టే...
ఆ వయారిని...ఆ వగలాడిని...

మదిలో మత్తుజల్లి చిత్తుచేసే
ఆ వలపు బాణాన్ని...చూస్తుంటే..?

కళ్ళు మసక బారిపోయే...
చూపులెక్కడో ఇరుక్కుపోయే...
గుండె తరుక్కుపోయే...
కొట్టుకోవడమే ఆగిపోయే...

ఏమిటది..? అది ఎదురుగా నిలిచి
ఉన్మాదంలో ముంచే సుందర శిల్పం
ఎదను ఊపిఊపి తీపితీపి తీరాలకు
చేర్చే...చూపుల్ని బంధించే "చిలిపి చిత్రం"

ఏమిటది..? అది అందాలు
ఆరబోసే ఓ అతిలోక సుందరి...
అది మతి పోగొట్టే ఓ మాయలేడి...
అది కుర్రకారును వెర్రెక్కించే
ఓ బంగారు బొమ్మ...అర్ధనగ్న భంగిమ...

**రచన: కవిరత్న**
**సాహిత్య ధీర, సహస్రకవి భూషణ్**
**పోలయ్య**
**కూకట్ పల్లి, అత్తాపూర్,**
**హైదరాబాద్**



# "స్వస్థ్ నారీ" మెగా వైద్య శిబిరం ప్రారంభం

* **మూకమామిడి ఏకలవ్య పాఠశాల దేశానికి మోడల్ పాఠశాలగా నిలవాలి**
* **మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్" లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రోగులతో మాట్లాడి, మహిళలకు కోయ భాష లోనే ఆరోగ్య ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. తరువాత మంత్రి మూకమామిడి ఏకలవ్య పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. విద్యార్థుల స్వాగతం మధ్య తరగతి గదులు, సంగీత గది పరిశీలించి వారితో ముచ్చటించారు. రాష్ట్రవ్యాప్తంగా 23 ఏకలవ్య పాఠశాలల్లో, భద్రాద్రి జిల్లాలోనే 8 పాఠశాలలు ఉండటం గిరిజన విద్యాభివృద్ధికి తోడ్పడుతోందని తెలిపారు. విద్యార్థుల కోసం హెల్త్ కార్డ్ విధానం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచనలో భాగమని పేర్కొన్నారు. "ఏకలవ్యుడి ఏకాగ్రత, పట్టుదలతో ఈ పాఠశాల దేశానికి ఆదర్శ పాఠశాలగా నిలవాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.

**అభివృద్ధి శంకుస్థాపనలు :** తదుపరి గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో రూ.8.60 కోట్ల వ్యయంతో వసతి గృహాలు, తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. కొత్తగా నిర్మించిన బాలుర వసతి గృహాన్ని ప్రారంభించి, అద్వంత ఎంటర్‌ప్రైజెస్ సహకారంతో రూ.46 లక్షలతో నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్ను ప్రారంభించారు. విద్యార్థులకు క్రీడా మైదానం, సామాగ్రి త్వరగా అందించాలని అధికారులను ఆదేశించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ "నేను సైతం చేయుట" కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు రూ.1.75 కోట్లతో పాఠశాలలు, వసతి గృహాలు, తాగునీటి సదుపాయాలు, రహదారి పనులు చేపట్టామని తెలిపారు. గిరిజన విద్యార్థులు విద్య, క్రీడలు, సాంకేతిక రంగాల్లో రాణించాలని సూచించారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రభుత్వం విద్య ప్రమాణాలను పెంచే విధంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విద్యార్థులు తల్లిదండ్రుల త్యాగాలను గుర్తుంచుకొని చదువులో ప్రతిభ చూపాలని సూచించారు. భూగర్భ సంపదలతో జిల్లా ప్రసిద్ధి చెందిందని, జియోలాజికల్ మ్యూజియం భవిష్యత్తు తరాలకు ఉపయోగకరమని చెప్పారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య అధికారి జయలక్ష్మి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రధాని మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా మొక్కలను నాటిన ప్రకృతి ప్రేమికులు






ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం రామవరంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా ప్రకృతి హరిత దీక్షురాలు, సెయింట్ మేరీస్ హైస్కూల్ 6వ తరగతి విద్యార్థిని నైనిక రజువా సింధూర మొక్కను నాటి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన్ కీ బాత్‌లో సింగరేణియన్ కె.ఎన్. రాజశేఖర్ వద్ద ప్రకృతి హరిత దీక్ష తీసుకున్నానని, "పూల బొకేలు వద్దు - పచ్చని మొక్కలే ముద్దు" అనే నినాదంతో ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మొక్కలను పంపిణీ చేస్తూ వాటిని నాటించే కార్యక్రమం కొనసాగిస్తున్నానని తెలిపారు.అదే రోజు కె.ఎన్. రాజశేఖర్ కనకదుర్గ గుడి, వెంకటగిరి గుట్ట, బోడ గుట్టల్లో 30 మొక్కలు, జీడి, మామిడి, అడవి బాదం, ఈత, తంగేడు, మేట్ట, తామర వంటి గింజలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మొక్కలు నాటే ప్రక్రియను గుర్తించి 114వ మన్ కీ బాత్లో ప్రధాని మోడీ ప్రశంసించినందుకు గర్వంగా ఉందన్నారు. విత్తన మొక్కలతో పాటు మట్టి గణపతులు, పిచ్చుక గూళ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు, వన్యప్రాణుల సంరక్షణకు తోడ్పడతానని తెలిపారు. మొక్కలు పెరిగితే ప్రకృతికి జీవం లభిస్తుంది. వన్యప్రాణులకు ఆహారం, నివాసం లభిస్తుంది. పర్యావరణ సమతుల్యతకు మేలు జరుగుతుంది." కె.ఎన్. రాజశేఖర్ తెలిపారు.

## మున్సిపల్ అధికారుల పనితీరుకు నిదర్శనం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : కాప్రా డివిజన్ హరిత ఎంక్లేవ్ కాలనీలో రోడ్డు పరిస్థితి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ప్రధాన రహదారి నుండి కాలనీలోకి నీరు ప్రవేశించడం వల్ల వర్షం కురిసిన ప్రతిసారి కాలనీవాసులు మోకాళ్ల లోతు నీటిలో ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రోడ్డు వైపు కాంక్రీటుతో పెద్ద అనకట్ట ఏర్పాటు చేయడం, కాలనీకి వచ్చే నీటిని నిలిపివేయడం వలన చిన్నపాటి నీటి గుంటగా మారడానికి కారణమైందని స్థానికులు అంటున్నారు. ఇదే పరిస్థితి ప్రతి వర్షాకాలంలో కొనసాగుతోంది. కాప్రా మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని సమస్యకు పరిష్కారం చూపగలరని స్థానికులు కోరుతున్నారు

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

* **జాతీయ పతాకావిష్కరణ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ , చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు తదితరులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవం తెలంగాణ చరిత్రలో గర్వకారణమైన రోజు అని, 1948లో హైదరాబాదు సంస్థానం భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవాల్సిన రోజు అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజలే పాలకులు, ప్రజలే అధిపతులు అన్న స్ఫూర్తిని ఈ రోజు గుర్తు చేస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో తెలంగాణ విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు, ఐటీ, ఉపాధి, సంక్షేమ రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా వంటి పథకాలతో తెలంగాణ రైతు సంక్షేమానికి కేరాఫ్‌గా నిలిచిందని స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధిని వివరించిన మంత్రి, సీతారామ ప్రాజెక్ట్, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ, కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, రింగ్ రోడ్, రైల్వే లైన్, బైపాస్ రోడ్, జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ బలోపేతం, భవిష్యత్ థర్మల్ సోలార్ ప్రాజెక్టులు ఏర్పాటు పట్ల ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.తరువాత మంత్రి ఐడిఓసి సమావేశ మందిరంలో జరిగిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాలలు అర్పించారు. విశ్వకర్మ శిల్పకళ, శ్రమ విలువను గుర్తిస్తూ ఆయనను అద్యబ్రహ్మ గా పూజిస్తున్నామని తెలిపారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, బీసీ కుల గణన చారిత్రక అడుగని చెప్పారు. ప్రతి వర్గానికి సంక్షేమ పథకాలు చేరేలా చూడటం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, బీసీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జగదాంబ సెంటర్ లో తెలంగాణ విమోచన దినోత్సవం

ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: తెలంగాణ విమోచన దినాన్ని పురస్కరించుకొని బుధవారం జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర బీఆర్ఎస్ వ్యవస్థాపక నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ ఆదేశానుసారం జాతీయ పతాక ఆవిష్కరణ పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ గావించారు. ఈ సందర్భంగా టీబీజీకెఎస్ ఉపాధ్యక్షులు రంగనాథ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సర కాలం తరువాత హైద్రాబాద్ సంస్థానం నిజాం పాలన నుండి తెలంగాణకు స్వాతంత్ర్యం లభించిందని ఈ స్ఫూర్తితోనే తెలంగాణ వాసులు దశాబ్దాల తరబడి చేసిన పోరాటం అమర వీరుల త్యాగాలు, కెసీఆర్ వంటి గొప్ప నాయకుని పోరాట పటిమతో తెలంగాణ రాష్ట్రం సాకారమైందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఇల్లందు బి ఆర్ఎస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, బండారి శ్రీను, జబ్బర్, వసంత్ రావు, రాచపల్లి శ్రీను, లలిత్ పసి, సనా రాజేష్, రాంలాల్ పాసి, అజయ్ పాసి, , మహేష్, ఉపేందర్, యాకయ్య,పాలడుగు రాజా శేఖర్, వంగ సునీల్, కడకంచి వీరస్వామి, పరికపెల్లి రవి, ఇమ్రాన్, రఫీ, కాజ, ముజ్జు,సర్దార్, కిషన్ లాల్ పాసి, వీరు నాయక్, అజయ్,శ్రీకాంత్, నందులాల్ పాసి, రాజేష్ మోచి, బి. ఎస్.ఆర్. దేరంగుల పోషం,పెరుమాళ్ళ రాములు, బీబీ, నూర్జహాన్, మదార్ బీ, భాగ్య, మౌనిక, ముత్తమ్మ, ఉమ, రమ పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



జిన్నారం(గుమ్మడిదల), ప్రజాస్ఫూర్తి 17: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ, దోమడుగులో విశ్వకర్మ జయంతి వేడుకలు, యజ్ఞ హోమాలను విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై, విశ్వకర్మ సమాజ అభివృద్ధికి చేయూతనిచ్చేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. గోవర్ధన్ రెడ్డి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మం, అభి శెట్టి రాజశేఖర్, వెంకటేష్, కే రవీంద్ర చారి, ఆంజనేయులు చారి, లక్ష్మణ్ చారి, దామోదర్ చారి సత్యనారాయణ చారి, బ్రహ్మచారి, శంకర్ చారి,భాస్కర్ చారి, పద్మాచారి, బాల చారి, రామచందర్ చారి, వెంకటేష్ చారి, నగేష్ చారి,మల్లేష్ చారి,రమేష్ చారి, యాదాకిషన్, గ్రామ పెద్దలు, విశ్వకర్మ సంఘ సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,కార్యాలయ ఏవో మంజ్యా నాయక్ , ఇతర పోలీస్ అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం



ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: ప్రజాపాలన దినోత్సవం లో భాగంగా ఇల్లందు మున్సిపాలిటీ కార్యాలయంలో జాతీయ పతాకా విష్కరణ చేయడం జరిగింది. అలాగే స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ సిబ్బంది అందరూ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుశావళి ఆర్ఐ శ్రీనివాస్, ఎఈ నవీన్, ఆలీ, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమము లో భాగంగా ప్రతిజ్ఞ కూడా నిర్వహించడం జరిగింది. పౌరులు అందరు కూడా తమ వంతు బాధ్యతగా పరిసరాల పరిశుభ్రత కు తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

## త్వరలోనే చెంగిచెర్ల చర్లపల్లి రోడ్డు పనులు ప్రారంభం..



మేడిపల్లి ప్రజాస్ఫూర్తి :చెంగిచెర్ల నుండి చర్లపల్లి ప్రధాన మార్గంలో గతంలో ప్రారంభించి వదిలేసిన రోడ్డు పనులు తిరిగి ప్రారంభం కానున్నాయని బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు. బుధవారం నాడు హెచ్ఆర్డిసిఎల్ అధికారులు (ఈఈ),(డీఈ) ల అధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం అజయ్ యాదవ్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా చెంగిచెర్లచర్లపల్లి రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండిపోయాయని అన్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ చొరవతో అధికారులు ఈ రోజు రోడ్డును పరిశీలించి త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కో ఆప్షన్ మాజీ సభ్యులు రంగ బ్రహ్మన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో బొగ్గు టిప్పర్లు..!

* ఇంకెందరిని బలి తీసుకుంటారు..?
* మితిమీరిన వేగం – ప్రజల ప్రాణాలతో చెలగాటం
* ఓసీ పనులతో మొదలైన టిప్పర్ల రాకపోకలు
* భారీ వాహనాలతో ప్రాణభయంతో ప్రజలు





ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: నిన్న రుద్రంపూర్ సమీపంలోని మూడో ఇంక్లైన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బొగ్గు టిప్పర్ వెనుక నుంచి టీ కొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే.. అధికారులు మేలుకొని బొగ్గు, మట్టి టిప్పర్లు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మట్టి, బొగ్గును తీసుకెళ్లే భారీ వాహనాల(టిప్పర్ల)తో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. జాతీయ రహదారిపై మితిమీరిన వేగంతో టిప్పర్లు దూసుకుపోతుండటంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రాణాలు సాగించాల్సి వస్తుంది. బొగ్గు టిప్పర్ డ్రైవర్ల నిర్లక్ష్యానికి సామాన్య వాహనదారులు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోంది. గతంలో గౌతంఖని ఓపెన్‌కాస్టు మరియు సత్తుపల్లి ఓపెన్‌కాస్టుల నుంచి బొగ్గు టిప్పర్ల రాకపోకల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. గౌతంఖని ఓపెన్‌కాస్టు మూతపడిన తరువాత కొత్తగూడెం పట్టణంలో బొగ్గుటిప్పర్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఇటీవల ఓపెన్‌కాస్టు విస్తరణ పనులు ప్రారంభం కావడంతో మళ్లీ టిప్పర్ల రాకపోకలు మొదలయ్యాయి. దీంతో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న గ్రామాల ప్రజలతోపాటు రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనదారులు, కార్లలో వెళ్లే ప్రయాణీకులు భయాందోళనకు గురవుతున్నారు. గత సంఘటనలను గుర్తుచేసుకుంటూ ప్రాణభయంతో వణికిపోతున్నారు. ఈ భారీ వాహనాలు ఇంకెందరి ప్రాణాలు బలితీసుకుంటాయోనని ఆందోళన చెందుతున్నారు.

*** బొగ్గు టిప్పర్లతో విద్యార్థుల్లో భయం**

నూతనంగా ఓబీ పనులు చేపట్టిన ప్రాంతం నుంచి టిప్పర్లు పెనగడప, పెనుబల్లి, రుద్రంపూర్, రామవరం, త్రీ ఇంక్లైన్,కొత్తగూడెం పోస్ట్‌ఆఫీస్ సెంటర్, సెయింట్ మేరీస్ పాఠశాల, సింగరేణి పాఠశాల, ఉమెన్స్ డిగ్రీ - జూనియర్ కళాశాల, చుంచుపల్లి ప్రభుత్వ పాఠశాల, జిల్లా కోర్టు, డీఎస్పీ కార్యాలయం, ప్రకాశం స్టేడియం తదితర ప్రాంతాలమీదుగా జాతీయ రహదారి వెంబడి వెళ్తుంటాయి. అయితే ఉదయం, సాయంత్రం వేళల్లో ఆయా గ్రామాల్లోని విద్యార్థులు స్కూల్స్, కాలేజీలకు వెళ్లేందుకు రోడ్లమీదకు వస్తారు. అదేవిధంగా రుద్రంపూర్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలల విద్యార్థులు కూడా ఉదయం, సాయంత్రం కళాశాలకు వచ్చివెళ్తుంటారు. అయితే ఆ సమయాల్లో టిప్పర్లు అతి వేగం కారణంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రాణాల పట్ల భయాందోళనచెందుతున్నారు.

*** టిప్పర్ డ్రైవర్లకు శిక్షణ ఇవ్వాలి...**

**డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేయాలి**

టిప్పర్ డ్రైవర్లు మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్‌టైమ్ కోసం పోటాపోటీగా నడపడం, కొన్నిసార్లు క్లీనర్లకే లారీ ఇచ్చేయడం ప్రమాదాలకు దారి తీస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రవాణా శాఖ, పోలీస్ శాఖ సంయుక్తకంగా టిప్పర్ల డ్రైవర్లకు అవగాహన సదస్సులు, శిక్షణ తరగతులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ప్రతిరోజూ డ్రైవర్లతోపాటు క్లీనర్లకు కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు తప్పనిసరి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వేగంగా వెళ్లే టిప్పర్లకు జరిమానాలు విధించాలని డిమాండ్ చేస్తున్నారు.



## దమ్మాలపాటి రాధమ్మ కు ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శ



ప్రజాస్ఫూర్తి, ఇల్లందు : కామేపల్లి మండలం పెంజరమడుగు గ్రామం కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆత్మకమిటి డైరెక్టర్ దమ్మాలపాటి సత్యనారయణ సతిమణి రాధమ్మ కి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి నందు బైపాస్ సర్జరి జరుగగా ఈరోజు వారిని ఆసుపత్రి నందు పరామర్శించి వైధ్యుల వద్ద నుండి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొన్న ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు, కోరం కనకయ్య . వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ మడత వెంకటగౌడ్,బయ్యారం సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,కంట్రాక్టర్ రాము తదితరులు ఉన్నారు.

## బొమ్మలరామారంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



బొమ్మలరామారం, ప్రజా స్ఫూర్తి : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం బొమ్మలరామారం మండలంలోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కోసం నిరంకుశ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి అమరులైనవారికి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు మాలోత్ వినోద్ కుమార్ జాదవ్, సేవా పక్షం కన్వీనర్ ఆనంద్ గౌడ్, సాయి కుమార్, ఉపాధ్యక్షురాలు బుక్య మౌనిక, ఉపాధ్యక్షుడు బిమారి రాజు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద అనాధ వికలాంగుడి కి ఆర్థిక సహాయం చేయండి



ప్రజాస్ఫూర్తి ఇల్లందు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని దాసరి గడ్డ లో ఉంటాడు.... అతను తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించారు... సాగర్ హోటల్ లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత సంవత్సరం జూన్ 30 తేదీన విజయవాడలో ఓ హోటల్లో పని చేసేందుకు ట్రైన్లో వెళ్తున్న క్రమంలో విజయవాడ సమీపంలోని కొండపల్లి వద్ద ప్రమాదవశాత్తు రైలు చక్రాల కింద అతని కాలు పడి విరిగిపోయింది. స్థానికులు అతన్ని వైద్యశాలకు తీసుకెళ్లగా వైద్యులు ఒక కాలు తొలగించారు. నా అన్న వాళ్లు లేక ప్రస్తుతం అతను దాసరి గడ్డలో ఒంటరి జీవితాన్ని గడుపుతున్నాడు. ఇల్లు శిధిలావస్థకు చేరింది కనీసం తినడానికి తిండి లేదు. వండి పెట్టేవారు లేరు. ఏదైనా పని చేసుకుందామనుకుంటే వంటి కాలుతో ఉన్న వ్యక్తికి ఎవరు పని ఇవ్వటం లేదు. దాతలు సహకరించి ఆర్థిక సహాయం చేస్తే కృత్రిమ కాలు పెట్టుకొని పనిచేసుకుంటానని సాగర్ వేడుకుంటున్నాడు. అతని ఫోన్ నెంబర్ , ఫోన్ పే, గూగుల్ పే..9866495137.



## రక్తదానం చేయండి ప్రాణదాతలుగా మారండి

*** బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్**

యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి : భారతీయ జనతా యువమోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఆధ్వర్యంలో మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవా పక్షంలో భాగంగా స్థానిక బాబు జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ గారు ప్రారంభించారు ఈ రక్తదాన శిబిరంలో 72 మంది రక్తదాతలు రక్తనాళం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నరేంద్ర మోడీ దేశాన్ని ఎంతగానో అభివృద్ధి చేశాడో ప్రపంచంలోనే భారతదేశానికి ఘనమైన కీర్తి ఇచ్చిన మహోన్నత వ్యక్తి నరేంద్ర మోడీ జీ ఆయన చేసిన అభివృద్ధి పనులను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, సేవ పక్షం జిల్లా కన్వీనర్ పడమటి జగన్మోహన్ రెడ్డి, మాధురి చంద్ర, సేవ పక్షం పట్టణ కన్వీనర్లు కొల్లూరు సతీష్, కొలిచేలిమా మల్లికార్జున్, ఇండ్ల సత్యవతి, కానుగుంట్ల రమేష్, బిజెపి సీనియర్ నాయకులు పాశం భాస్కర్, నర్ల నర్సింగ్ రావు, పోతంశెట్టి రవీందర్, కొప్పుల యాదిరెడ్డి, కాదురి అచ్చయ్య, చందా మహేందర్, వంగవీటి విజయభాస్కర్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్, జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, గూడూరు నరోత్తం రెడ్డి, తడిసిన మల్లారెడ్డి, వైజయంతి,మేడి కోటేష్, మంగు నరసింహారావు, ఆకుతోట రామకృష్ణ, దయ్యాల కుమారస్వామి, ఉదరి లక్ష్మి, గౌలికర్ కిషన్ జి, మల్లిక, సుధాకర్, శ్రీశైలం, సంతోష్, పృథ్వీరాజ్, ప్రవీణ్ రెడ్డి, జితేందర్ రెడ్డి, మేకల పాండు, శ్రీధర్ , మరికొండ సుదర్శన్,తోపాటు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు బాలాజీ, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ తోపాటు రక్తదాతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మోడీ జన్మదినం సందర్భంగా రఘునాథపురంలో రక్తదానం

*** అభినందించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్....**

రాజాపేట ,ప్రజా స్ఫూర్తి : రాజాపేట మండల బిజెపి అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ, జన్మదిన సందర్భంగా, రఘునాథపురం లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని సీనియర్ నాయకులుకానుగంటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరుఅశోక్ గౌడ్ పాల్గొని ,రఘునాథపురం గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున మోడీ గారి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం గర్వకారణమని ఈ యొక్క కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన కార్యకర్తలకు అభినందనలు తెలియజేస్తూ, వివిధ గ్రామాల నుండి వచ్చిన రక్తదాత లను సన్మానించడం జరిగినది . ఈ కార్యక్రమానికి వచ్చిన జెల్ల పరమేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ,గ్రామ శాఖ అధ్యక్షుడు భీమనపల్లి రమేష్, మండల నాయకులు గుజ్జ రామచంద్రం ,జిల్లా కార్యవర్గ సభ్యురాలు బూరెల శ్రీ వేణి, బూత్ అధ్యక్షులు భోగ పాండు, బూరెల



శ్రీనివాస్, కటకం నర్సింలు, తమ్మలి వెంకటేష్, తాజా మాజీ సర్పంచ్ గాడి పెల్లి శ్రవణ్, పద్మశాలి అధ్యక్షులు బింగి బాలరాజు, పద్మశాలి జిల్లా ఉపాధ్యక్షులు కటకం పెద్ద వెంకటేశం ,కటకం నగేష్, శెట్టి అశోక్ ,గుర్రంకల పాండు, గొట్టిపాముల శ్రీనివాస్, గొల్లంకల కనకరాజు ,బరిగే కృష్ణ ,చింతకింది వెంకటేశం, సీసాశ్రీపతి ,జిల్లా కార్యవర్గ సభ్యుడు బూరుగు శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బెండు భగవాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పర్వతాపూర్‌లో ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం



మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్‌లో శ్రీ పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని, అనంతరం ఆలయ కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, బోడిగే స్వాతి కృష్ణ గౌడ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కోనేటి వెంకట్, యాసారం శ్రీనివాస్, కిరణ్, కిరణ్ నాయక్, అమర్ పటేల్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: పట్టణంలోని స్థానిక రాందేవ్ బాబా మందిరంలో ఇల్లందు బులియన్ మర్చంట్ ,స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు. ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుక లో స్వర్ణకార సంఘం,అధ్యక్షులు అద్దంకి రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ ఆకారపు రవి,మనోహర్ తివారి, అరుణ్ తివారి, శ్రీను,ట్రెజరర్ అనిల్ గోయల్, సునీల్ తివారి, అనిల్ తివారి, దుర్గేష్ తివారి, ముఖేష్ శర్మ, అంకిత్, ప్రవీణ్, శ్రావణ్,సుందరాచారి, ఇమ్రాన్, సతీష్,సర్వేశం, శ్రీధర్, శంకర్ మూర్తి, దయాకర్,చారీ,కిషోర్,విశ్వనాధమ్,శ్రీను,బాల, రఘు, దత్త, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన పట్ల అన్ని వర్గాల్లో సంతోషం

*** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్**

రాజాపేట , ప్రజా స్ఫూర్తి : కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజల్లో సంతోషం ఉందని ప్రజాపాలన పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం రాజాపేట మండల కేంద్రం ఇందిరగాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండా ఎగరవేసిన మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 తర్వాత భారతదేశంలో నిజాం సర్కార్ అప్పటి ప్రధానమంత్రి కేంద్ర హోమ్ మినిస్టర్ ముందు సరెండరై మన దేశంలో విలీనమైనదని తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినది కావున ఇప్పుడు తెలంగాణలో ప్రజా పాలనలో కొనసాగుతున్నామన్నారు. విలీనమైంది. విమోచన అయింది ఇకనుండి తెలంగాణలో ప్రజాపాలన కొనసాగుతున్నదని చెప్పారు. భవిష్యత్ తరాలకు వారికి తెలపాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరికి చెప్పాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీశైలం, టౌన్ అధ్యక్షుడు ఐరేని నవీన్ కుమార్, సీనియర్ నాయకులు నమిలే కేదార్ గౌడ్, రేగు సిద్ధులు, అంకతి రమేష్, గోల్కొండ బిక్షపతి, గోలన స్వామి, సగ్గు లక్ష్మణ్, సట్టు సిద్ధులు, రావుల హరిబాబు, కొక్కొండ సిద్ధులు, బొద్దుల స్వామి, నరసింహులు, యోబు చారి, తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమ సహకారం అభినందనీయం

* **ఎస్ ఆర్ లేబరేటరీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, ఆట వస్తువుల పంపిణీ**
* **ఎస్ఐ లు నర్సిరెడ్డి, అజయ్ భార్గవ్**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: విద్యాభివృద్ధికి ఎస్ ఆర్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ చేస్తున్న కృషి అభినందనీయమని ఎస్ఐ లు నర్సిరెడ్డి, అజయ్ భార్గవ్ లు అన్నారు. చౌటుప్పల్ మండలం జై కేసారం జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎస్ ఆర్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, ఆట వస్తువులను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ పోలీస్ ఎస్ఐలు నర్సిరెడ్డి, అజయ్ భార్గవ్ లు హాజరై, వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్న ఎస్ ఆర్ లాబరేటరీ కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు పరిశ్రమ సహకారాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, చదువుపై దృష్టి పెట్టి లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎస్ఆర్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ మేనేజర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు గత 13సంవత్సరాల నుంచి విద్యా వాలంటీర్ల నియమిస్తూ, వారికి వేతనం చెల్లిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ డ్రాయింగ్ బుక్స్, డిక్షనరీలు, కాపీ రైటింగ్ బుక్స్, డైరీలు, ఆట వస్తువులు, చెస్, రింగ్ బాల్స్, వాలీబాల్స్ తో పాటు వివిధ రకాల ఆట వస్తువులు అందించామన్నారు. భవిష్యత్తులో పాఠశాలలకు అవసరమైన సామాగ్రిని సమకూర్చుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏకే రమాదేవి, ఉపాధ్యాయులు జి వెంకటేశం, ఎస్ ఎం సి చైర్మన్ దీప, మాజీ సర్పంచ్ కొర్పూరు సైదులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల ముందు అభివృద్ధి ఎన్నికల తర్వాత కక్ష సాధింపు

* **బిఆర్ఎస్ నాయకులు కర్రె చంద్రశేఖర్**



యాదగిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కర్రె చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారంలో మల్లాపురం గ్రామానికి వచ్చి మా అమ్మమ్మ ఊరు మల్లాపురం ఈ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నాను అని ఓట్లు వేయించుకొని ఎన్నికలలో అధిక మెజార్టీ ఇచ్చింది ఈ గ్రామం రెండు సంవత్సరాలు గడుస్తున్న మల్లపురం గ్రామంపై కక్ష సాధింపుగా ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయడం లేదు దానికి నిదర్శనం మల్లాపురం బైపాస్ నుంచి గ్రామంలోకి వచ్చే లింక్ రోడ్డు నిదర్శనం అని మండిపడ్డారు. ఈ రోడ్డు పై రోజు ప్రయాణించే మల్లాపురం గ్రామ ప్రజాలు ఎక్కువగా తిరిగే రోడ్డు గ్రామం గురించి సమస్య ఉంది అని పరిష్కరించండి అని అడిగితే అడిగిన వారి పై అక్రమ కేసులు బెదిరింపులకు దిగుతున్నారు. ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలు మానుకొని మల్లపురం అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోటె రమేష్, కర్రె శ్రీకాంత్, మోటె శేఖర్ కర్రె పుల్లోల మధు, కర్రె చింటూ, పల్లపు రాజ్ కుమార్ కర్రే లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే చెంగిచెర్ల చర్లపల్లి రోడ్డు పనులు ప్రారంభం..

మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి :చెంగిచెర్ల నుండి చర్లపల్లి ప్రధాన మార్గంలో గతంలో ప్రారంభించి వదిలేసిన రోడ్డు పనులు తిరిగి ప్రారంభం కానున్నాయని బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు. బుధవారం నాడు హెచ్ఆర్డిసీఎల్ అధికారులు (ఈఈ),(డీఈ) ల అధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం అజయ్ యాదవ్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా చెంగిచెర్లచర్లపల్లి రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండిపోయాయని అన్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ చొరవతో అధికారులు ఈ రోజు రోడ్డును పరిశీలించి త్వరలోనే రోడ్డు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కో ఆప్షన్ మాజీ సభ్యులు రంగ బ్రహ్మన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: తెలంగాణ రాష్టం ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం వేడుకలలో భాగంగా ఇల్లందు మార్కెట్ కార్యాలయం నందు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి మూడు రంగుల మూవన్నెల జెండా ను ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శీ వి.సుచిత్ర సూపరవైజర్. శ్రీనివాస్ రావు సిబ్బంది. రంజిత్,.మధు, మునీర్,.రమేష్, విజయ, కార్తీక్, మోహన్ రావు, హరిక్రిష్ణ, రమేష్ తదితరులు పాల్గోన్నారు.




## రామిరెడ్డి నగర్ లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోగల రామిరెడ్డి నగర్ లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. బుధవారం సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి ఆదేశాల మేరకు బాలానగర్ జోన్ డీసీపీ కొల్లు సురేష్ కుమార్ ఆదేశాల మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి బాలానగర్ పి నరేష్ మాట్లాడుతూ ఈ యొక్క ఆపరేషన్లో ముగ్గురు ఎసిపి లు 10 మంది ఇన్స్పెక్టర్లు 25 మంది సబ్ ఇన్స్పెక్టర్లు అలాగే మొత్తం 260 మంది పోలీస్ సిబ్బందితో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో ఎస్ఓటి ఏఆర్ హెడ్ క్వార్టర్స్ టీజీపీఎస్ ట్రాఫిక్ సిబ్బంది కూడా పాల్గొనడం జరిగింది ఈ యొక్క సరస్సులో భాగంగా 1300 ఇండ్లను సరిచేయడం జరిగిందన్నారు. ఈ యొక్క సర్చ్ లో ఐదుగురు రౌడీషీటర్లు, ఇద్దరు పాత నేరస్తులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ యొక్క సర్చ్ లో 16 డొమెస్టిక్ సిలిండర్ను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ డొమెస్టిక్ సిలిండర్స్ లో నుంచి కమర్షియల్ గా మార్చి ఇల్లీగల్ గా అమ్ముతున్న వ్యక్తులను అదుపులో తీసుకోవడం జరిగిందన్నారు. 50 లీటర్ల వరకు మధ్యాన్ని పట్టుకున్నారు. రెండు బెల్ట్ షాపుల్లో , దాదాపు 150 వరకు వెహికల్స్ ని చెక్ చేసి సరైన పత్రాలు లేని వాటిపై సంబంధిత సెక్షన్ లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ యొక్క సెర్చ్ ఆపరేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం సాధారణ ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచడం భరోసా కల్పించడం అలాగే నేరస్తులకి వారు తప్పు చేయాలంటే భయపడేలాగా ఒక సంకేతాన్ని ఇచ్చే ఉద్దేశం కొరకు ఈ యొక్క స్పెషల్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ యొక్క ఆపరేషన్ ఏసిపి బాలానగర్ పి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆపరేషన్ నిర్వహించి ప్రజల ప్రజలకు చేరుతామని ఈ సందర్భంగా ఏసీ పి తెలియజేయడం జరిగిందన్నారు.

## ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు



జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా బుధవాకం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్లో గల శ్రీ బ్రహ్మంగారి ఆలయంలో ఘన్ శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం వారి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ విచ్చేసి, శ్రీ విరాట్ విశ్వకర్మ భగవంతునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. తదంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విరాట్ విశ్వకర్మ సంఘం ముఖ్య సలహాదారులు . వి.బాల్ రాజ్ చారి,కె.వి.రామాచారి,ఎస్. నారాయణ చారి, సలహాదారులు కే. సత్యనారాయణ చారి, కే. వీరేశం, అధ్యక్షులు కొత్తపల్లి కృష్ణాచారి, ప్రధాన కార్యదర్శి వడ్ల సుభాష్ చారి, కోశాధికారి ఆంజనేయులు చారి, బ్రహ్మయ్య చారి, ఉపాధ్యక్షులు జనార్దన్ చారి, అశోక్ చారి, సంయుక్త కార్య దర్శులు రమేష్ చారి, బాబు చారి, కార్యనిర్వాహకులు: ప్రభాకర్ చారి,ఆనంద్ చారి, జగన్నాద్ చారి,ఆంజనేయులు చారి, సత్యనారాయణ చారి, రాజేశ్వర్ చారి, రమేష్ చారి, నరసింహ చారి,రాధాకృష్ణ చారి, అయోధ్య నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు మాద రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన జేబీఎం చిల్డ్రన్స్ టీమ్‌కు ఘన సన్మానం

హైదరాబాద్, (ప్రజాస్ఫూర్తి) : నూతనంగా ఎన్నికైన జేబీఎం చిల్డ్రన్స్ టీమ్‌ను పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని సన్మానించారు. బుధవారం పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జీ, జైపూర్‌లో జరిగిన జాతీయ సమైక్యతా శిబిరం తితిలిలో పాల్గొన్న జేబీఎం తెలంగాణ బృందాన్ని అభినందించి, కొత్తగా ఎన్నికైన చిల్డ్రన్స్ టీమ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాబోయే జాతీయ శిబిరాన్ని స్వాగతించారు. రాష్ట్ర చైర్మన్ మామిడి రిషికేష్ రెడ్డి , రాష్ట్ర కోఆర్డినేటర్ ఇన్‌ఛార్జ్ జేబీఎం తెలంగాణ జిట్ట సునీల్ కుమార్ యాదవ్‌లు కొత్త సంస్థ నిర్మాణంలో చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వి.సంతోష్, టి.రాకేష్, సాయి కృష్ణ నర్ల, అంబటి తులసి, ప్రవీణ్ కుమార్, మైత్రి.ఎ, రోహిత్, హర్షిత్, గీత , ఇతరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలి

**: దామోదర రాజనర్సింహ**



హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందుకు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. ''గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవడంతో మేం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంతరాయం కలగదు'' అని దామోదర రాజనర్సింహ తెలిపారు.

## చంపక్ హిల్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్




యాదగిరిగుట్ట, ప్రజా స్ఫూర్తి : జనగామ జిల్లా కేంద్రం సమీపంలోని చంపక్ హిల్స్ వద్ద ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా డిఎంహెచ్వో మల్లికార్జున్ ఆరోగ్య సిబ్బంది ఘన స్వాగతం పలికారు అనంతరం సమావేశంలో పాల్గొని మాట్లాడారు ఆ తర్వాత ఏర్పాటు చేసిన స్టాల్స్ ని పర్యవేక్షించి రెండు రోజు పాపకు టికాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. మహిళల ఆరోగ్యానికి అన్ని ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని. ఏ ఇంట అయితే శ్రీ ఆరోగ్యంగా ఉంటుందో ఇంటిల్లిపాదిని జాగ్రత్తగా చూసుకుంటుందన్నారు. మా ప్రజా ప్రభుత్వంలో కూడా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడానికి ముందుకెళ్తున్నామన్నారు.. ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడుతారో, ఆ సమాజం సన్మార్గంలో ముందుకెళ్తుందన్నారు..మహిళలు 24 గంటలు కుటుంబం కోసం కష్టపడుతూ వారి ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదని, ఇలాంటి కార్యక్రమాలను మహిళలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జనగామ జిల్లా కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం




యాదగిరిగుట్ట , ప్రజాస్ఫూర్తి : జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అమరవీరుల స్తూపం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలనలో అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను,ప్రసంగించారు. భగవస్ శ్రీ విరాట్ విశ్వకర్మ వీరబ్రహ్మేంద్రస్వామి యజ్ఞ మహోత్సవంలో పాల్గొని వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

## రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం




రాజపేట , ప్రజా స్ఫూర్తి : రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థానిక వైద్యాధికారి డాక్టర్ మోజెస్ రాజ్ అధ్యర్యంలో బుధవారం స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, సురక్షిత ప్రసవాలు, రక్తహీనత నిర్మూలన, మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, గర్భిణీ స్త్రీలకు తగిన వైద్య పరీక్షలు చేయించడం, ఆహారపు అలవాట్లలో పోషకాహారం ప్రాముఖ్యత తెలియజేయడం, రక్తహీనత (అనీమియా) నివారణ చర్యలు తీసుకోవడం, తల్లిపాలు ప్రాముఖ్యత, బాలల పోషణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక వైద్యులు పాల్గొన్నారు స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ రజిని, జెన్డ్రల్ వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జ్యోతి , కళ్ళ వైద్య నిపుణులు డాక్టర్ ఆశ్రిత, స్థానిక వైద్యాధికారి మోజెస్ రాజ్ , సి హెచ్ ఓ వహిదా మునిస్స, హెచ్ ఇ ఓ భీకు నాయక్, పి హెచ్ ఎన్ ప్రమీల, హెచ్. ఎ ఉపేందర్, ఎల్ హెచ్ పి ఎస్ , జానకిరామ్ ఫార్మసీస్ట్, ఏఎన్ఎం లు ఆశాలు పాల్గొన్నారు.

# విజన్-2047లో యువతదే కీలక పాత్ర: తెలంగాణ గవర్నర్

జైపూర్: స్వాతంత్ర్యం సిద్ధించి నూరేళ్లు పూర్తిచేసుకునే నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలవాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే యువతదే కీలక పాత్ర అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. జైపూర్‌లో నిర్వహించిన యువ సంసద్ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఆయన.. 'ఈటీవీ భారత్'తో మాట్లాడారు. విజన్ 2047 లక్ష్యాలు, జాతీయ విలువలు గురించి తన ఆలోచనలను పంచుకున్నారు. నేటి



యువతకు ఎంతో అవగాహన ఉందని జిష్ణుదేవ్ వర్మ అన్నారు. అభివృద్ధి, వారసత్వం కలిసి ఉంటేనే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించగలదన్నారు. ఈ విషయంలో ప్రధాని మోదీతో తాను ఏకీభవిస్తున్నట్లు చెప్పారు. అన్ని రంగాల్లో రాణిస్తూనే భారతీయ విలువలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. యువతలో జాతీయతా భావం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. వారు మొబైల్ స్క్రీన్‌పై కాకుండా.. సంసద్ వంటి వేదికలపై పాల్గొనేలా చూడాలన్నారు. ఇలాంటి వేదికలు యువత సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు.

**జన్ జడ్‌దే బాధ్యత**

వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని సాధించే బాధ్యత జనరేషన్ జడ్‌పైనే ఉందని జిష్ణుదేవ్ వర్మ అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య విలువలు వారికి తెలియజేయాలన్నారు. నేడు వారు కన్న కలలే భారతదేశ భవిష్యత్‌ను నిర్దేశిస్తాయని పేర్కొన్నారు. సన్మార్గంలో నడవడం, దేశమే ముందు అనే స్ఫూర్తిని వారిలో రగిలించడం ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గురించి మాట్లాడుతూ.. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. జన్ జడ్ రాష్ట్రానికి ప్రధాన బలం అని పేర్కొన్నారు.

**విజన్ ఉన్న వ్యక్తి రామోజీరావు**

రామోజీగ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు, దివంగత రామోజీ రావుకు ఈ సందర్భంగా గవర్నర్ నివాళులర్పించారు. రామోజీరావు పేరు వినగానే ఆయన ముందుచూపు, పని విధానమే గుర్తొస్తుందన్నారు. హైదరాబాద్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీని నిర్మించి ఒక ల్యాండ్‌మార్క్‌ను సృష్టించారన్నారు. ఆయన వ్యక్తిత్వం, సమాజానికి చేసిన సేవలు, దూరదృష్టిని రాబోయే తరాలు గుర్తుంచుకుంటాయని జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు.

# ఆ ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకల్లా ఉంది: కేటీఆర్

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. గ్రూప్ 1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. ''నాపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారు. చేనేత పరిశ్రమను అతలకుతలం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉంది. పాలన అద్భుతంగా ఉందనుకుంటే వెంటనే ఉప ఎన్నికలు పెట్టండి. ఉప ఎన్నికలు పెడితే పాలన ఎలా ఉందో తేలిపోతుంది. గ్రూప్ 1 నియామక ప్రక్రియపై హైకోర్టు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి. ఉద్యోగాల కోసం మంత్రి డబ్బులడిగారని అభ్యర్థులే చెబుతున్నారు. సమాధానం చెప్పాల్సింది పోయి మాపై ఉసిగొల్పితే ఎలా?'' అన్నారు.



**సరైన సమయంలో ప్రజల్లోకి కేసీఆర్..**

''మంత్రులకు తెలియకుండా కాళేశ్వరం కేసును సీఎం సీబీఐకి ఇచ్చారు. కాంగ్రెస్, భాజపా మధ్య ఎంత మంచి అవగాహన ఉందో తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారు.. సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డికి వందల కోట్ల కాంట్రాక్టులు ఎలా వచ్చాయి? కోర్టు తుది తీర్పువచ్చేదాక అజారుద్దీన్ ఎమ్మెల్సీ కాలేరు. అజారుద్దీన్ క్రికెట్‌లో బాగా కట్‌లు కొట్టేవారు. ఇప్పుడు అజారుద్దీన్‌కే పెద్ద కట్ కొట్టారు. ప్రస్తుతం ఆయన త్రిశంకు స్వర్గంలో మిగిలిపోయారు. జనంలోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసు. సరైన సమయంలో ప్రజల్లోకి వస్తారు'' అని అన్నారు.

*** ట్రిపుల్ ఆర్‌లో స్కాం.. త్వరలో బయటపెడతా..**

''జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించాం. ఆ సర్వేలన్నింటిల్లోనూ భారత రాష్ట్ర సమితి గెలుస్తుందని తేలింది. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ మేమే గెలుస్తామని వచ్చింది. ట్రిపుల్ ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోంది. సీఎం బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారు. ఈ కుంభకోణంపై త్వరలో అన్ని వివరాలు బయటపెడతా'' అని కేటీఆర్ తెలిపారు.

# విద్యుత్‌శాఖ ఏడీఈ అంబేడ్కర్ స్నేహితుడి ఇంట్లో ఏసీబీ సోదాలు

హైదరాబాద్: ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన వ్యవహారంలో అరెస్టయిన ఎస్‌పీడీసీఎల్ హైదరాబాద్ ఇబ్రహీంబాగ్ ఏడీఈ ఇరుగు అంబేడ్కర్ స్నేహితుడి ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. మారేడ్‌పల్లిలో నివాసం ఉంటున్న చేవెళ్ల ఏడీఈ రాజేశ్ ఇంట్లో తనిఖీలు నిర్వహించి.. రూ.17లక్షల నగదు, స్థిరాస్తిపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఏడీఈ అంబేడ్కర్ కూడబెట్టిన అక్రమాస్తులను రాజేశ్ వద్ద ఉంచాడనే కోణంలో ఏసీబీ అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు. ఏడీఈ అంబేడ్కర్‌ను ఇప్పటికే అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. రెండు రోజుల నుంచి రాజేశ్ విధులకు గైర్హాజరైనట్లు సమాచారం.

# గ్రూప్ 1 ఉద్యోగాలు సాధించిన వారిపై నిందలు అన్యాయం: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్: పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయం త్వరలో ముగిసిపోతుందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ప్రజా పాలన వేడుకల్లో ఆయన మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయం స్పీకర్ పరిధిలో ఉందన్నారు. అఫిడవిట్లలో ఎమ్మెల్యేలు అన్ని విషయాలూ వెల్లడించారని చెప్పారు. టీజీపీఎస్సీ చిత్తశుద్ధితో ముందుకెళ్తోందన్న ఆయన.. గ్రూప్ 1 పరీక్షల్లో ఎలాంటి అక్రమాలు జరగలేదని పునరుద్ఘాటించారు. ఉద్యోగాలు సాధించిన ప్రతిభావంతులపై నిందలు వేయడం అన్యాయమన్నారు.



# తెలంగాణ విమోచన దినోత్సవం.. హాజరైన రాజ్‌నాథ్ సింగ్

సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరయ్యారు. సైనిక అమరవీరుల స్తూపానికి, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఆయన నివాళులు అర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ చిత్రాలు.















# కొత్త రాజకీయ పార్టీ పెట్టిన తీన్మార్ మల్లన్న



హైదరాబాద్: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు. తన పార్టీకి 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' అని పేరు పెట్టినట్లు ప్రకటించారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్త రాజకీయ పార్టీ పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17వ తేదీ బీసీల తలరాత మారే దినంగా తాను భావిస్తున్నానన్నారు. తెలంగాణలో మెజార్టీ సంఖ్యలో ఉన్న బీసీలకు రాజకీయ పార్టీ అవసరం ఉందన్న ఉద్దేశంతో పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



## నవరాత్రి స్పెషల్..

# బొమ్మల కొలువులో సైనికుల బొమ్మలు

దేవీ నవరాత్రులతో బొమ్మలకొలువూ మొదలవుతుంది. తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడుల్లో ఈ బొమ్మల సంబరం ఎక్కువగా కనిపిస్తుంది. ఈ రోజుల్లో అమ్మవారిని పూజించడంతోబాటు దైవానికి ప్రతీకలుగా భావించే బొమ్మల్ని అందంగా అమరుస్తారు. ఈ నేపథ్యంలో తమిళనాడులో కోయంబత్తూర్‌లో గోలు బొమ్మల సందడి మొదలైంది. వాటి అమ్మకాలు పెరిగాయి. అయితే ఈసారి తయారీదారులు ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని.. త్రివిధ దళాల కమాండర్లు, సైనికుల ఆకృతి బొమ్మలను తీర్చిదిద్దారు. ఈ ప్రత్యేకత స్థానిక ప్రజలను ఆకట్టుకుంటోంది. దాంతో ఈసారి బొమ్మల కొలువు కోసం వాటిని కొనుగోలు చేస్తున్నారు.

# కొనసాగుతున్న స్టాక్ మార్కెట్ జోరు...

**నేడు కూడా లాభాలే!**

**313 పాయింట్లు పెరిగి 82,693 వద్ద ముగిసిన సెన్సెక్స్**

**91 పాయింట్ల లాభంతో 25,330 వద్ద స్థిరపడిన నిఫ్టీ**

**బ్యాంకింగ్, ఐటీ, ఆటో రంగాల షేర్లలో జోరుగా కొనుగోళ్లు**

**విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలతో పరిమితమైన లాభాలు**

**అమెరికాతో టారిఫ్ చర్చలపై ఇన్వెస్టర్ల ఆసక్తి**



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా లాభాల బాటలోనే పయనించాయి. బ్యాంకింగ్, ఆటో, ఐటీ వంటి కీలక రంగాలలోని హెవీవెయిట్ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు లాభాలతో ముగిశాయి. అయితే, అమెరికాతో టారిఫ్ సంబంధిత అంశాలపై చర్చలు కొనసాగుతుండటంతో ఇన్వెస్టర్లు కాస్త ఆచితూచి వ్యవహరించారు.

ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 313 పాయింట్లు లాభపడి 82,693.71 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 91.15 పాయింట్లు పెరిగి 25,330.25 వద్ద ముగిసింది. ఉదయం సెన్సెక్స్ 82,506.40 వద్ద లాభాలతో ప్రారంభమై, ఇంట్రాడేలో 82,741.95 గరిష్ఠాన్ని తాకింది.

రెలిగేర్ బ్రోకింగ్‌కు చెందిన అజిత్ మిశ్రా మాట్లాడుతూ, "మార్కెట్లు బుధవారం పరిమిత శ్రేణిలో కదలాడుతూ స్వల్ప లాభాలతో ముగిశాయి. ఇది సానుకూల ధోరణిని సూచిస్తున్నప్పటికీ, ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారని తెలుస్తోంది. నిఫ్టీ ఉదయం మంచి లాభాలతో ప్రారంభమైనా, రోజంతా ఒకే పరిధిలో ట్రేడ్ అయింది" అని తెలిపారు. విధానపరమైన సంస్కరణలపై ఆశలు, దేశీయ పెట్టుబడుల ప్రవాహం మార్కెట్లకు మద్దతునిస్తున్నాయని, అయితే విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల (ఎఫ్ఐఐ) అమ్మకాలు, యూఎస్ ఫెడ్ పాలసీపై నెలకొన్న ఆందోళనలు లాభాలకు కళ్లెం వేశాయని ఆయన వివరించారు.

ఇక నేటి ట్రేడింగ్ లో రంగాల వారీగా మిశ్రమ స్పందన కనిపించింది. నిఫ్టీ బ్యాంక్, ఆటో, ఐటీ, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు లాభపడగా, మెటల్స్, ఎఫ్ఎంసీజీ, ఫార్మా రంగాల్లో లాభాల స్వీకరణ చోటుచేసుకుంది. ఎస్‌బీఐ, బీఈఎల్, మారుతీ, కోటక్ బ్యాంక్, టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ షేర్లు ప్రధాన లాభాల్లో ఉండగా.. బజాజ్ ఫిన్‌సర్వ్, టైటన్, ఐటీసీ, టాటా స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్ నష్టపోయాయి. బ్రాడర్ మార్కెట్లలోనూ కొనుగోళ్ల ఆసక్తి కనిపించడంతో స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ సూచీలు కూడా లాభాలతోనే ముగిశాయి.

## ట్రంప్ టారిఫ్స్ ఎఫెక్ట్..

**అమెరికాకు భారీగా తగ్గుతున్న భారత ఎగుమతులు**



**న్యూఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వస్తువుల ధరలు అక్కడ భారీగా పెరిగిపోయాయి. దాంతో అమెరికా మార్కెట్‌లో పోటీని తట్టుకోలేని స్థితి నెలకొంది. ఈ విషయాన్ని 'గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనిషియేటివ్' సంస్థ వెల్లడించింది.

గత (ఆగస్టు) నెలలో అమెరికాకు ఎగుమతులు 16.3 శాతం తగ్గి 6.7 బిలియన్ డాలర్లకు చేరాయి. టారిఫ్‌లు 50 శాతానికి పెరగడంతో ఒక్కసారిగా ఎగుమతుల్లో తగ్గుదల కనిపించింది. గత మూడు నెలల నుంచి ఎగుమతుల్లో వరుసగా తగ్గుదల కనిపిస్తోంది. జూలైలో ఈ తరుగుదల 3.6 శాతంగా నమోదైంది. జూన్‌లో 5.7 శాతానికి తగ్గింది. అమెరికాకు భారత ఎగుమతులు చివరిసారిగా మే నెలలో పెరిగాయి. అప్పుడు 4.8 శాతం వృద్ధి చెంది 8.8 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

అంతకుముందు నెల అంటే ఏప్రిల్‌లో 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. టారిఫ్‌లలో భారీగా పెరుగుదల ఎగుమతుల్లో తరుగుదలకు కారణమైందని జీటీఆర్ఐ వ్యవస్థాపకులు అజయ్ శ్రీవాస్తవ వెల్లడించారు. గత మూడు నెలల ట్రెండ్‌ను బట్టి చూస్తుంటే సెప్టెంబర్ నెలలో ఎగుమతుల పతనం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. పూర్తిస్థాయిలో టారిఫ్‌ల దెబ్బ తీవ్రత ఈ నెలలోనే తెలుస్తుందని అన్నారు. ఏప్రిల్ 4 వరకు అమెరికా మోస్ట్ ఫేవర్డ్ నేషన్ హోదాలో భారత సరుకులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎగుమతి అయ్యాయి.

ఆ తర్వాత ట్రంప్ అన్ని దేశాలకు 10 శాతం పన్నులు విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇది కూడా వ్యాపార సంబంధాలపై పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో మే నెలలో కూడా ఎగుమతులు పెరిగాయి. కానీ ఆ తర్వాత నుంచి పలు దేశాలను లక్ష్యంగా చేసుకొని టారిఫ్‌లు విధించడం ప్రతికూల ప్రభావం చూపింది. ముఖ్యంగా ఆగస్టు నుంచి అమల్లోకి వచ్చిన సుంకాలు భారత ఎగుమతులను తీవ్రంగా దెబ్బతీశాయి. ఈ నెలలో తొలుత 25 శాతం ఆ తర్వాత మరో 25 శాతం పన్నులు భారత్‌పై పడ్డాయి. అయితే భారత్ నుంచి ఎగుమతి అయ్యే ఫోన్‌లు, ఔషధాలకు మాత్రం మినహాయింపు లభిస్తోంది.

## అమెరికన్ డాలర్ బలహీనం..
## రూపాయికి బలం



**న్యూఢిల్లీ:** అమెరికన్ డాలర్‌తో పోలిస్తే ఇండియన్ రూపీ బుధవారం నాటి ట్రేడింగ్‌లో భారీగా లాభపడింది. భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం ఏర్పడింది. అంతర్జాతీయంగా డాలర్ బలహీనపడటం కూడా రూపాయికి కలిసొచ్చింది. దాంతో రూపాయి మారకం విలువ గత రెండు వారాల్లో తొలిసారి 88 మార్కు కంటే దిగువకు చేరింది. ఇవాళ ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో రూపాయి 0.23 పైసలు బలపడి 87.82 వద్ద కొనసాగింది.

క్రితం రోజు ట్రేడింగ్‌లో రూపాయి 0.7 పైసలు లాభపడి 88.09 వద్ద ముగిసింది. ఈ రోజు అంతకంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. కాగా రూపాయి బలపడటానికి అంతర్జాతీయ పరిణామాలు కూడా తోడయ్యాయి. అమెరికా ఆర్థికవ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది. ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ప్రధాన ఆర్థికవేత్త మార్క్ జాండీ ఇదే విషయాన్ని స్పష్టంచేశారు. అమెరికాలో ఉద్యోగాలు, ఉత్పాదకత, వ్యయాలకు సంబంధించిన డేటాను బట్టిచూస్తే ఆ దేశం మాంద్యం ముంగిట ఉందని జాండీ చెప్పారు.

దాంతో సానుకూల పరిణామాలు ఉన్నప్పటికీ ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకోబోయే నిర్ణయం కోసం మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల ప్రవాహంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

# వరల్డ్ నెంబర్ వన్ బౌలర్‌గా
# వరుణ్ చక్రవర్తి..!



**ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా హవా..!**

**న్యూఢిల్లీ:** టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కెరియర్‌లో తొలిసారిగా కెరియర్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించాడు. ఐసీసీ బెస్ట్ నెంబర్ వన్‌గా బౌలర్‌గా నిలిచాడు. ఐసీసీ బుధవారం టీ20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ ఘనత సాధించిన మూడో భారతీయుడిగా నిలిచాడు. ర్యాంకింగ్స్‌లో ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా, లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ మూడు స్థానాలను ఎగబాకారు. వరుణ్ గతేడాది ఫిబ్రవరిలో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. మార్చి నుంచి అగ్రస్థానంలో ఉన్న న్యూజిలాండ్‌కు బౌలర్ జాకబ్ డఫీని అధిగమించి నెంబర్ వన్‌గా నిలిచాడు.

తాజాగా యూఏసీ వేదికగా జరుగుతున్న ఆసియా కప్‌లో అద్భుత ప్రదర్శన చేసి బౌలర్ల ర్యాంకింగ్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. వరుణ్ చక్రవర్తి స్థిరమైన ఫామ్‌ను కొనసాగిస్తూ టీ20ల్లో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడని ఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. అదే సమయంలో ఎడమచేతి వాటం స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 16 స్థానాలు ఎగబాకి 23వ స్థానానికి చేరుకున్నారు. స్పిన్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ఒక స్థానం మెరుగుపరుచుకొని 12వ స్థానానికి చేరుకున్నాడు. బుమ్రా 40వ స్థానానికి చేరుకున్నాడు. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో హార్దిక్ పాండ్యా అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. టీమిండియా బ్యాటర్ అభిషేక్ శర్మ తన ర్యాంకులు పదిలం చేసుకున్నాడు. యూఏఈపై 16 బంతుల్లో 30 పరుగులు, పాక్‌పై 13 బంతుల్లోనే 31 పరుగులు చేసి కెరియర్‌లోనే అత్యధికంగా 884 రేటింగ్ పాయింట్లతో నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా కొనసాగుతున్నాడు.

టీమిండియా టీ20 వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగు స్థానాలు మెరుగుపరుచుకొని 39వ స్థానానికి చేరాడు. అయితే, తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ర్యాంకులు దిగజారాయి. తిలక్ రెండుస్థానాలు దిగజారి నాలుగో స్థానానికి, సూర్యకుమార్ ఒక స్థానం దిగజారి ఏడో ర్యాంకుకు చేరాడు. ఆసియా కప్ జట్టులో చోటు దక్కని యశస్వి జైస్వాల్ సైతం రెండు స్థానాలు దిగజారి 13వ స్థానికి చేరుకున్నాడరు. మాంచెస్టర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన తర్వాత ఇంగ్లాండ్ ఓపెనింగ్ జోడీ ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్ వరుసగా ఒక స్థానం ఎగబాకి రెండు, మూడు స్థానాలకు చేరారు.

**వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్**

# ఫైనల్లోకి నీరజ్ చోప్రా




**టోక్యో:** జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా జపాన్‌లోని టోక్యోలో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఫైనల్లోకి ప్రవేశించాడు. ఇవాళ తొలి ప్రయత్నంలోనే నీరజ్ చోప్రా క్వాలిఫయింగ్ మార్క్ దాటేశాడు. అతను జావెలిన్‌ను 84.85 మీటర్ల దూరం విసిరాడు. అయితే ఈ టోర్నీలో ఆటోమెటిక్ క్వాలిఫయింగ్ మార్క్ 84.50 మీటర్లు లేదా అతని గ్రూపులో బెస్ట్ 12 మంది త్రోయర్లు ఫైనల్‌కు ప్రవేశిస్తారు. కానీ ఒలింపిక్ చాంపియన్ నీరజ్ మాత్రం తన ఫస్ట్ అటెంప్ట్‌లోనే క్వాలిఫయింగ్ మార్క్ దాటేసి ఫైనల్లో తన బెర్త్‌ను సొంతం చేసుకున్నాడు. టోక్యో ఈవెంట్‌లో ఇవాళ నీరజ్ తన పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. పారిస్ ఒలింపిక్స్ సమయంలో కూడా నీరజ్ తొలి ప్రయత్నంలోనే క్వాలిఫై అయి ఫైనల్లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే.

వరల్డ్ ఛాంపియన్, జర్మనీ త్రోయర్ జులియన్ వెబర్ తన రెండో ప్రయత్నంలో క్వాలిఫయింగ్ మార్క్ దాటి ఫైనల్లోకి ప్రవేశించాడు. అతను రెండో ప్రయత్నంలో తన జావెలిన్‌ను 87.21 మీటర్ల దూరం విసిరాడు.

# పైక్రాఫ్ట్ మాకొద్దు..
# ఐసీసీకి రెండో లేఖ రాసిన పీసీబీ

**దుబాయ్:** ఆసియాకప్‌లో ఇండియా, పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో షేక్‌హ్యాండ్ వివాదం చెలరేగిన విషయం తెలిసిందే. భారత క్రికెటర్లు పాక్ ఆటగాళ్లకు షేక్‌హ్యాండ్ ఇవ్వకపోవడం పట్ల దాయాది దేశం ఐసీసికి ఫిర్యాదు చేసింది. ఓ దశలో టోర్నమెంట్ నుంచి



తప్పుకోవాలని కూడా పాక్ ఆలోచించింది. కానీ ఆ నిర్ణయాన్ని విరమించిన పాకిస్థాన్.. తాజాగా రెండో లేఖను ఐసీసీకి రాసింది. ఇండో, పాక్ మ్యాచ్‌కు రిఫరీగా చేసిన ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేసింది. పాకిస్థాన్ ఆడే మ్యాచ్‌లకు అతన్ని రిఫరీగా పెట్టవద్దు అని పీసీబీ కోరింది. జింబాబ్వే మ్యాచ్ రిఫరీ పైక్రాఫ్ట్ స్థానంలో రిచీ రిచర్డ్‌సన్‌ను పెట్టుకోవాలని కోరింది. కానీ ఐసీసీ మాత్రం దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఇవాళ పాకిస్థాన్ ఆడే మరో మ్యాచ్‌కు కూడా పైక్రాఫ్ట్ రిఫరీగా చేయనున్నారు. ఆదివారం పాక్‌తో మ్యాచ్ జరిగిన సమయంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. పాక్ కెప్టెన్ సల్మాన్ ఆఘాకు షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు. ఏడు వికెట్ల తేడాతో మ్యాచ్ గెలిచిన తర్వాత కూడా భారత ప్లేయర్లు ప్రత్యర్థి ఆటగాళ్లు షేక్‌హ్యాండ్ ఇవ్వకుండానే మైదానం విడిచి వెళ్లారు. భారత ఆటగాళ్ల వైఖరి పట్ల పాక్ నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. బీసీసీఐ ఆదేశాల మేరకే ఆండీ పైక్రాఫ్ట్ అలా వ్యహరించినట్లు పాక్ టీమ్ డైరెక్టర్ నవీద్ అక్రమ్ చీమా ఆరోపించారు. పెహల్గామ్ ఉగ్రదాడిలో మృతిచెందిన వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు పాక్ క్రికెటర్లకు హ్యాండ్‌షేక్ ఇవ్వలేదని కెప్టెన్ సూర్యకుమార్ తెలిపారు.

# టీమిండియా సెలెక్టర్లుగా
# ఆర్పీసింగ్, ప్రజ్ఞాన్ ఓజా..!

**ఎంజీఎంలో పేర్లను ఆమోదించనున్న బీసీసీఐ..!**

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ రుద్ర ప్రతాప్ సింగ్, ఎడమచేతి వాటం స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా సీనియర్ జాతీయ సెలక్షన్ కమిటీలో సభ్యులు ఎంపికైనట్లు సమాచారం. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని ప్రస్తుత ప్యానెల్ ఎస్ శరత్ కుమార్, సుబ్రతో బెనర్జీ స్థానంలో వీరిని నియమించినట్లు తెలుస్తున్నది. బీసీసీఐ వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం.. క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఇద్దరి పేర్లను సూచించింది. బోర్డు ఎంజీఎం ఇద్దరి పేర్లను ఆమోదించనున్నది. ఈ ఇద్దరు కలిసి అజీత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీతో పని చేయనున్నారు. జూనియర్ సెలక్షన్ కమిటీకి చైర్మన్‌గా ఎస్ శరత్ ఎన్నికయ్యే అవకాశం ఉంది.





### ఆర్పీసింగ్ కెరియర్..

2007లో టీమిండియాకు టీ20 ప్రపంచకప్ అందించిన హీరోల్లో ఆర్పీసింగ్ ఒకడు. టెస్టుల్లోనూ భారత్ తరఫున అద్భుతంగా రాణించాడు. సెంట్రల్ జోన్ నుంచి వచ్చిన ఈ మాజీ ఆటగాడు ఉత్తర ప్రదేశ్ తరఫున ఎక్కువగా క్రికెట్ ఆడాడు. 2016-17లో రంజీ ట్రోఫీని గెలిచిన గుజరాత్ జట్టులో సభ్యుడు. ఈ సంవత్సరం ఆర్పీసింగ్‌కు 40 ఏళ్లు నిండనున్నాయి. ఆర్పీసింగ్ టీమిండియా తరఫున మొత్తం 82 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 124 వికెట్లు తీశాడు. ఇందులో 14 టెస్టులు, 58 వన్డేలు, 10 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఈ మాజీ బౌలర్ సుబ్రతో బెనర్జీ స్థానంలో సెలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నాడు.

### ప్రజ్ఞాన్ ఓఝా కెరీర్..

హైదరాబాదీ మాజీ బౌలర్ ప్రజ్ఞాన్ ఓఝా సైతం సెలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించబోతున్నాడు. ఓఝా టెస్ట్ స్పెషలిస్ట్. అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా తరఫున 144 వికెట్లు పడగొట్టాడు. ఇందులో 113 వికెట్లు టెస్టుల్లో తీశాడు. 21 వన్డేల్లో, టీ20 పది వికెట్లు తీశాడు. విశేషం ఏంటంటే.. తన చివరి అంతర్జాతీయ మ్యాచ్‌లో పదవి వికెట్లు కూల్చి వార్తల్లో నిలిచాడు. డొమెస్టిక్ క్రికెట్‌లో ఎక్కువగా ఓఝా హైదరాబాద్ తరఫున ఆడాడు. అలాగే, బెంగాల్, బిహార్ జట్ల తరఫున ఆడాడు. ఇక శరత్ స్థానంలో సెలెక్టర్‌గా పని చేయనున్నాడు.

# మోడీ జీవితంపై బయోపిక్

## నటుడు ఉన్ని ముకుందన్ పోస్ట్

**టాకీస్:** మలయాళం సినీ నటుడు ఉన్ని ముకుందన్.. ప్రధాని మోదీ పాత్రను పోషించనున్నారు. మోదీపై తీస్తున్న బయోపిక్‌లో అతను మోడీ రోల్ ప్లే చేయనున్నారు. అన్ని భారతీయ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. ఈ ఫిల్మ్‌కు మా వందే అని టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ పేజీల్లో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ప్రఖ్యాత ఫిల్మ్‌మేకర్ క్రాంతి కుమార్ సీహెచ్ ఈ సినిమాను డైరెక్ట్ చేయనున్నారు. చూశానని, ఆ తర్వాత 2023 ఏప్రిల్‌లో ఆయన్ను వ్యక్తిగతంగా కలుసుకున్నానని, ఆ సమయంలో మోదీపై తనకు ప్రత్యేక అభిమానం కలిగినట్లు- ముకుందన్ తెలిపారు. ఓ నటుడిగా ప్రధాని మోదీ పాత్రను పోషించడం పట్ల సంతోషంగా ఫీలవుతున్నానని, ఇది చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉందన్నారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితం అసాధారణంగా సాగిందని, అయితే తాము తీయబోయే సినిమాలో మోదీని మరో కోణంలో చూపిస్తామని, తన మాతృమూర్తితో ఉన్న అనుబంధాన్ని ఆ





ప్రధాని మోదీ పాత్రలో నటించనున్నానని, ఈ విషయాన్ని పంచుకునేందుకు సంతోషిస్తున్నానని, మా వందే -టైటిల్‌తో ఆ ఫిల్మ్ రిలీజ్ కానున్నదని నటుడు ఉన్ని ముకుందన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. బుధవారం ప్రధాని మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ ప్రాజెక్టును ప్రకటించారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదని ఆ ఫిల్మ్‌కు ట్యాగ్‌లైన్ ఇచ్చారు. అహ్మదాబాద్‌లోనే పెరిగానని, తన చిన్నతనంలో మోదీని సీఎంగా ఫిల్మ్‌లో ఎక్కువగా ఫోకస్ చేయనున్నట్లు- నటుడు ఉన్ని ముకుందన్ తెలిపారు. ఎవరి ముందు తలవంచవద్దు అని గుజరాతీలో మోదీ చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. ప్రధాన భాషల్లో మా వందే సినిమాను తీస్తామని, ఆ తర్వాత దాన్ని ప్రపంచవ్యాప్తంగా రిలీజ్‌చేయనున్నట్లు- ఆయన చెప్పారు. మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనకు విషెస్ తెలిపారు.




# 'క్రిష్ 4'లో రష్మిక మందన్నా..

## బీ-టౌన్‌లో వైరల్ అవుతున్న క్రేజీ న్యూస్!

**టాకీస్:** బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం క్రిష్ 4. ఈ సినిమాతోనే హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4కి హృతిక్ దర్శకత్వం వహిస్తున్నాడు. దాదాపు రూ.700 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో కథానాయికకు సంబంధించి ఒక క్రేజీ వార్త బీ టౌన్‌లో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమాలో కథానాయికగా రష్మిక మందన్నా నటించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. అయితే, ఇది ఇంకా అధికారికంగా ధృవీకరించబడలేదు. కొన్ని బాలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం, క్రిష్ 4 టీమ్ రష్మికను ఒక కీలక పాత్ర కోసం సంప్రదించిందని ఆమె కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. గతంలో 'క్రిష్' ఫ్రాంచైజీలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటించారు. అయితే ఈసారి మేకర్స్ కొత్త హీరోయిన్ కోసం చూస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే రష్మిక పేరు వినిపిస్తుంది.

### బర్ఫీ మూవీ సెట్‌లో

# దర్శకుడి తీరు బాధించింది

## ఆనాటి అనుభవం పంచుకున్న నటి ఇలియానా

**టాకీస్:** టాలీవుడ్‌లో ఒక్కప్పుడు టాప్ హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన గోవా బ్యూటీ- ఇలియానా, తెలుగు సినిమాలకు దూరంగా ఉండి చాలా కాలం అవుతుంది. అనంతరం కోలీవుడ్, బాలీవుడ్‌లలో కొన్ని చిత్రాలు చేసిన ఆమె, తన విదేశీ ప్రియుడిని వివాహం చేసుకుని ఇద్దరు పిల్లల తల్లిగా కొత్త జీవితం ప్రారంభించింది. ఇటీవల జరిగిన ఇంటర్వ్యూలో ఆమె వ్యక్తిగతం, వృత్తిగతం ఇలా అనేక విషయాలను పంచుకుంది. అందులో ముఖ్యమైన అంశం ఆమె తొలి హిందీ చిత్రం బర్ఫీ సమయంలో ఎదుర్కొన్న చేదు అనుభవం. ఇలియానా మాట్లాడుతూ.. ' 'బర్ఫీ' మూవీ సెట్ లో దర్శకుడు అనురాగ్ బసుతో నాకు ఒకసారి ఘర్షణ ఎదురైంది. ఆ రోజు చాలా హ్యాపీగా సెట్‌కి వెళ్లాను. కానీ అప్పటికే బసు సర్ మానసికంగా బాగోలేరు, ఏదో టెన్షన్‌లో ఉన్నారు. నేను వెళ్ళగానే నాపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. దాంతో నేను షాక్ అయ్యాను. నిజంగా చాలా బాధపడ్డాను. ఆ సమయంలో 'దాదా.. వినండి.. నేను ఈ పాత్రకు సరైన దానిని కాదని మీరు అనుకుంటే.. నా వర్క్ విషయంలో మీరు సంతోషంగా లేకుంటే నేను వెళ్ళిపోతాను. నేను మీ పై దావా వేయబోవడం లేదు. నేను వెళ్తున్నానని చెప్పాను. ఒక దశలో ఏడుస్తూ నిర్మాతకు కాల్ చేయాలనిపించిన సందర్భం కూడా ఉన్నాయి. కానీ తర్వాత పరిస్థితులను అర్థం చేసుకుని, అనురాగ్ బసుతో ఎలాగోలా అడ్జస్ట్ అయి సినిమా పూర్తి చేశా. చివరికి బర్ఫీ చిత్రానికి జాతీయ అవార్డు రావడం నాకు ఎంతో గర్వంగా అనిపించింది' అని ఇలియానా పేర్కొంది. క్రియేటివ్ రంగంలో ఎవరికైనా ఏమి నచ్చుతుందో, ఏమి నచ్చదో చెప్పలేం. కానీ ఆ అనుభవం నాకు బలాన్ని ఇచ్చింది అని కాన్ఫిడెంట్‌గా వెల్లడించింది.



# జాన్వీ హోమ్ బౌండ్ ట్రైలర్ విడుదల

**టాకీస్:** బాలీవుడ్ నటులు ఇషాన్ ఖట్టర్, జాన్వీ కపూర్, విశాల్ జేత్వా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'హోమ్‌బౌండ్'.. ఈ సినిమాకు నీరజ్ ఘైవాన్ దర్శకత్వం వహించగా.. కరణ్ జోహార్ నిర్మించాడు. హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు మార్టిన్ స్కోర్సెస్ ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించాడు. ఈ చిత్రం విడుదలకు ముందే పలు అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి ఎట్టకేలకు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్.

ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చందన్ కుమార్ (విశాల్ జేత్వా), మహ్మద్ షోయబ్ (ఇషాన్ ఖత్తర్) అనే ఇద్దరు చిన్ననాటి స్నేహితులు జీవితాల కథ ఆధారంగా వచ్చింది. గ్రామీణ నేపథ్యం నుండి వచ్చిన వీరిద్దరూ మంచి జీవితం కోసం ఆరాటపడుతుంటారు. వారికి సమాజంలో ఎదురయ్యే వివక్ష పేదరికం నుంచి బయటపడి దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతో పోలీసు ఉద్యోగం కోసం ఇద్దరూ ప్రయత్నిస్తారు. పోలీసు విభాగంలో 2.5 మిలియన్ల మంది దరఖాస్తుదారులలో కేవలం 3,500 మంది మాత్రమే ఎంపికయ్యే అవకాశం ఉన్నప్పటికీ, యూనిఫాం ధరించి, గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని కలలు కంటారు. అయితే చందన్ పరీక్షలో ఉత్తీర్ణుడైతే, మహ్మద్ విఫలమవుతాడు. చందన్ తన ఉద్యోగ నియామకం కోసం ఆత్రుతగా ఎదురు చూస్తుండగా, మహ్మద్ ఒక ఎలక్ట్రానిక్స్ డీలర్ వద్ద పనిలో చేరి, తన హిందూ సహోద్యోగుల గౌరవాన్ని పొందేందుకు ప్రయత్నిస్తాడు. 2020లో కోవిడ్-19 విజృంభించి, దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించిన సమయానికి, ఈ ఇద్దరు యువకుల జీవితాలు విడిపోయి, మళ్లీ కలుసుకుంటాయి. ఈ ప్రయాణంలో, వారి స్నేహం, ఆశలు, నిరాశలు, సామాజిక అసమానతలు, వ్యక్తిగత పోరాటాలు వంటి అనేక అంశాలను దర్శకుడు నీరజ్ ఘైవాన్ తెరపై చూపించాడు. అట్టడుగు వర్గాల ప్రజలు గౌరవంగా, ఆనందంగా జీవించడానికి పడే కష్టాలను ఈ చిత్రం ఎంతో సున్నితంగా, వాస్తవికంగా చిత్రీకరించింది. జాన్వీ కపూర్ పోషించిన సుధా భారతి పాత్ర కూడా కథలో కీలకమైనది.




# శ్రియా వల్లనే కలసి వచ్చిందన్న తేజ సజ్జా

## వందకోట్ల క్లబ్‌లో చేరిన మిరాయ్ మూవీ

**టాకీస్:** యంగ్ హీరో తేజ సజ్జా నటి శ్రియా శరణ్‌పై ప్రశంసలు కురిపించారు. తనది ఈ సినిమాలో అమ్మ పాత్ర కాదు.. ఈ కథకు అమ్మ పాత్ర అని అన్నారు. ఆమె వల్లే ఈ సినిమాకు లక్ కలిసొచ్చిందన్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఆయన హీరోగా నటించిన చిత్రం 'మిరాయ్'. రితికా నాయక్ కథానాయిక. మంచు మనోజ్ కీలక పాత్ర పోషించారు. ఇటీ-వల విడులైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహించిన విజయోత్సవాల్లో తేజ సజ్జా మాట్లాడారు.

తేజ సజ్జా, మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మిరాయ్' విజయాన్ని అందుకుంది. ఈ సినిమా సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాగా.. తొలిరోజు రూ.20 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఐదు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. తమ సినిమా రూ.100 కోట్లు- సాధించడంపై తేజ సజ్జా, మంచు మనోజ్ ఆనందం వ్యక్తం చేస్తూ పోస్టులు పెట్టారు. ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఈ సినిమా సక్సెస్ మీట్‌ను విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ప్రేక్షకులంతా కుటుంబంతో కలిసి సినిమా చూడాలన్న ఉద్దేశంతోనే దీని టికెట్ ధరలు కూడా పెంచలేదని నిర్మాత తెలిపారు. ఈ విజయం తర్వాత తనలో మరింత బాధ్యత పెరిగినట్లు- తేజ చెప్పారు. ఈ సినిమా దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని సీక్వెల్‌లో నిధి అగర్వాల్ స్పెషల్ సాంగ్ ఉంటు-ందని తెలిపారు. నిధితో ఓ ప్రత్యేక పాట చిత్రీకరించామని.. మొదటి పార్ట్‌లో వాడలేకపోయామన్నారు.. సెకండ్ పార్ట్ కోసం కొన్ని ఐడియాలు సిద్ధంగా ఉన్నట్లు- చెప్పారు.





Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.